జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 22 | మే | 2025 ◆ పేజీలు : 5

## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్ .ఎస్.ఎస్ అమలు

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థాని మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి

మిగతా 2 లో...





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## సమగ్ర భూ సర్వే ద్వారా...
# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో పైలెట్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం – 2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు.గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో

మిగతా 2 లో...



# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి**

**పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు**

- వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు,

మిగతా 2 లో...

## మద్యం మత్తులో...
# భార్య పై భర్త దాడి

- చికిత్స పొందుతూ భార్య మృతి.
- అన్నం వండలేదని... మద్యం మత్తులో దాడి.

**నేలకొండపల్లి, మే 21 ప్రజాజ్యోతి :** మద్యం మత్తు లో భార్య పై భర్త దాడి చేయటంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా.. నేలకొండపల్లి మండల కేంద్రం లోని శివారు లో నివాసం ఉంటున్న వలస చత్తీష్ గడ్ (రాయఘుడ్) కు చెందిన కూలీలు పవర్ మెక్ కంపెనీలో పని చేసేందుకు వచ్చిన 20 మంది కూలీలకు శివారులో షెడ్ లు ఏర్పాటు చేశారు. వారిలో రాయఘుడ్ కు చెందిన కుమార్ సిద్దార్; ఆయన భార్య లక్ష్మి సిద్దార్ అనే దంపతులు ఈ నెల 18 వ తేదిన( ఆదివారం ) భర్త కుమార్ సిద్ధార్ భార్య అన్నం వండలేదని మద్యం మత్తులో భార్యతో ఘర్షణ పడి బలంగా కొట్టటంతో కింద పడి..

మిగతా 2 లో...

# అష్ణగుర్తిలో కన్నుల పండుగగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని..
- భారీగా హాజరైన భక్తులు, మహా అన్నదాన కార్యక్రమం..

**తల్లాడ(వైరా), మే 21 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా మండలంలోని అష్టగుర్తి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధినేత మల్లు నందిని హాజరై

మిగతా 2 లో...



## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్ .ఎస్.ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి...)
మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిస రాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసి వేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహ కరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరు గుతుందని తెలిపారు.

## ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

(మొదటి పేజీ తరువాయి...)



అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త లు అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురి సిపోయారు. సమాజానికి ఆడపిల్లల అవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీ ర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్నిపంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొన సాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడ బిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ సర్వే ద్వారా ...
# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి...)
పెడుతుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని అన్నారు. వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరు గుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచె లంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాల లో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుం దని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి సంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు పాల్గొన్నారు.

## అష్ణగుర్తిలో కన్నుల పండుగగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

(మొదటి పేజీ తరువాయి...)
స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు పూజారులు, అర్చకులు వేదమంత్రాలు నడుమ విగ్రహాన్ని ప్రతిష్టిం పజేశారు. ఈ మహోత్సవంలో మల్లు నందిని ప్రత్యేక పూజలు చేశారు. కోదండ రామాలయం దేవస్థానంలో 18 అడుగుల ఏకశిల అభయాంజనేయ స్వామికి భక్తులు పూజలు చేశారు. అనంతరం పూజారులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం



మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామంలోని ఆడబిడ్డలు, చుట్టుపక్కల బంధువులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** పట్టణానికి చెందిన దుర్గాప్రసాద్ షణ్ముఖ ఫార్మ అండ్ జనరిక్ స్టోర్ నూతన మెడికల్ షాప్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని, వారికున్న నైపుణ్యాలతో వ్యాపారంలో అభివృద్ధి చెంది పలువురికి ఆదర్శంగా ఉండాలని అభి నందనలు తెలియజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు గాదె చెన్నారావు, కమల్ పాషా, గోర్లమారి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా కి చెందిన బానోత్ శ్రీను & పద్మల కుమార్తె సుష్మ, రవి వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధువరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీ ర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భార్య పై భర్త దాడి

(మొదటి పేజీ తరువాయి...)
తీవ్ర గాయమైంది. దీంతో సహచర కూలీలు అదే రోజు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి...మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్స అనంతరం వారు ఉండే షెడ్ వద్దకు తీసుకొచ్చారు. కంపెనీ సూపర్వైజర్ వారికి అన్నం ను అందించేందుకు షెడ్ వద్దకు రాగా...ఎంత పిలిచిన పలకలేదు.. దీంతో అనుమానం వచ్చి..మిగతా వారిని పిలిచి చూడటంతో ఆమె స్పృహ తప్పి ఉంది...వెంటనే స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకురాగా.. అప్పటికే మృతి చెంది ఉందని వైద్యులు నిర్ధారించారు. కంపెనీ ప్రతినిధులు స్థానిక పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు చేయగా...భర్త ను అదుపు లోకి తీసుకుని విచారించగా... మద్యం మత్తులో నెట్టటం వలన కింద పడి గాయమైందని.. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన తరువాత చనిపోయిందని భర్త అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పేర్కొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తున్న చేగువేరా భూపతి ఫౌండేషన్



**తిరుమలయపాలెం, మే 21, ప్రజా జ్యోతి:** నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తూ అండగా మేమున్నామంటూ ఎంతోమంది పేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఔదార్యం చాటుతూ మేము అండగా ఉన్నామంటూ ఆకలితో అలమటిస్తున్న 690 కుటుంబాలకు సహాయం చేసిన చేగువేరా భూపతి ఫౌండేషన్ చైర్మన్ జి. చంద్రశేఖర్ కు ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ పరంపరలో తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో మంగళవారం చేగువేరా భూపతి ఫౌండేషన్ (సీబీఫ్) చైర్మన్ జి. చంద్రశేఖర్ ద్వారా ఈరోజు ఆకలితో అలమటిస్తున్న 11 మంది నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి తిరుమలయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, మండల ఎస్సై జగదీష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ భావ్య ఆధ్వర్యాల్లో 11 కుటుంబాలకు శ్రేష్టమైన రైస్ తో పాటు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో సీబీఫ్ బృందం ఘంటా భీమయ్య, మాచర్ల కొండల రావు, కనకం ఆది, సప్పిడి నాని, సింగర్ కొమ్ము రమేష్, కొంద సందీప్, గోపోజు సుధాకర్, హెచ్. హరిత శ్రీ, కే. అరుణ, జి. రాధిక గ్రామస్తులు మాజీ సర్పంచ్ గంట నిర్మల కృష్ణ , గంట రవి, గుగ్గిళ్ళ భూపతి రావు, గుగ్గిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్



**సత్తుపల్లి, మే 21(ప్రజా జ్యోతి):** విశ్వహిందూ మహా సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు సత్తుపల్లి నియోజకవర్గ విశ్వ హిందూ మహా సంఘ్ ఇన్చార్జిగా చెవుల నరేష్ ను నియమించారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి, విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు నియోజకవర్గాల ఇన్చార్జులను నియామక ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.అనంతరం విశ్వవిందు మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్ కు నియామక పత్రం అందజేసినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.ఈ సందర్భంగా చెవుల నరేష్ మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్నిచ్చిన మద్దిశెట్టి సామేలు,యోగి ఆదిత్యనాథ్,మహంతు ముఖేష్ నాథ్,లక్ష్మీ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలగాని శ్రీనివాస్ గౌడ్,బుక్క గంగాధర్ యాదవ్,పుట్టబంతి హరిబాబు,పర్స సతీష్ కుమార్, కోట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి వెలుగు



**కల్లూరు మే 21(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బండి శైలజ సాయికుమార్ దంపతులకు ఆడబిడ్డ జన్మించిన కారణంగా సీడీపీవో నిర్మలా జ్యోతీ అధ్యక్షతన బాలింత ఇంటికి వెళ్లి స్వీట్స్ పండ్లు ఇచ్చి శాలువలతో తల్లిదండ్రులను అమ్మమ్మ తాతలను సన్మానించడం జరిగినది.ఆడపిల్ల ఇంటికి వెలుగు అని బిడ్డను మగ పిల్లవాడితో సమానంగా పెంచి చదివించాలని తల్లిదండ్రులకు ఎంపీడీవో సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ,సూపర్వైజర్ సుజాత ఏఎన్ఎం విజయ కుమారి అంగన్వాడి టీచర్ లు ఆశ లు తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాల ఎంపిక కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

- నాణ్యమైన విత్తనాలను అధికృత డీలర్ వద్దనే కొనుగోలు చేయాలి
- విత్తన షాపు నుండి విధిగా రసీదును తీసుకోవాలి
- నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు.
- కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి



**కూసుమంచి మే 21 ప్రజా జ్యోతి:** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతుల నాణ్యమైన విత్తనాలు ఎంపిక కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి కోరారు. ఈ సందర్భంగా ఆమె కార్యాల య ంలో మాట్లాడుతూ విత్తన కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. లైసెన్స్ గల డీలర్లు వద్దనే నుంచే కొనుగోలు చేయాలి అని వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బిల్లు తీసుకోవడం తప్పనిసరి అని ఆమె తెలిపారు. తెలియని డీలర్ వద్ద విత్తనాలు కొనవద్దని కొనుగోలు సమయములో బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె తెలిపారు. బిల్లుపై డీలర్ రైతు సంతకాలు ఉండాలని కోరారు. రైతు బిల్లు (రసీదు)ను భద్రపరచుకోవాలని ఆమె తెలిపారు. బిల్లు పంట కాలం పూర్తయ్యేత వరకు భద్రపరుచుకోవాలని అవసరమైనప్పుడు, ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన రకాల మాత్రమే ఎంచుకోవాలని, స్థానిక పరిస్థితిలను అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్లో పేరు పొందిన కంపెనీ విత్తనాలు మాత్రమే తెలుసుకొని కొనుగోలు చేయాలని ఆమె తెలిపారు. లైసెన్స్ లేని వ్యాపారాల నుండి కొనవద్దని గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు విక్రయించే బిల్లులు ఇవ్వని వ్యాపారాలు చూసి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందజేయాలని ఆమె తెలిపారు. అలా కొనుగోలు చెయ్యడం ద్వారా మోసపోవద్దని తెలిపారు. బీ.టీ. పత్తి విత్తనాలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని గడ్డి మందు తట్టుకొని రకాలను అంటూ బీటీ వ్యక్తుల అమ్ముతున్నారా అమ్ముతున్న వారిని గుర్తించి నష్టపడే వెంటనే సమాచార ఇవ్వాలని ఆమె తెలిపారు. అవి భారత ప్రభుత్వం నుంచి అనుమతులేని విత్తనాలు తయారీ విక్రయించే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట ప్రకారం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అడ్వాన్సులు వసూలు ఇచ్చే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా డబ్బు అదనంగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాని ఆమె తెలిపారు .రైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే అధీకృత డీలర్ వద్ద నుంచి బిల్లు తీసుకొని కొనుగోలు చేయాలని ఆమె తెలిపారు.

# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి అగ్రస్థానం




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో షాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్స్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి మణిదీపం.

- -- ఆడ కూతురికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సన్మానం.



**కారేపల్లి,మే 21, ప్రజాజ్యోతి:** ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని,ఆడపిల్ల పుట్టడం అదృష్టమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సురేందర్,ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎన్. దయామని అన్నారు.బుధవారం సింగరేణి మండల పరిధిలోని జైత్రం తండా గ్రామపంచాయతీలోని ఈటియా తండా అంగన్వాడి కేంద్రంలో మా పాప మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన (గుగులోత్ మోహన్-సుజాత)దంపతులకు శాలువాకప్పి సత్కరించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి కలెక్టర్ ద్వారా పంపించినటువంటి స్వీట్ బాక్స్,శాలువాతో ఆ దపతులను సత్కరించి,ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు,మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు.ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలను గౌరవిస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలవాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు.ఈ కార్యక్రమములో సూపర్వైజర్ రమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్ సింగ్,అంగన్వాడి ఉపాధ్యాయులు నగ్మా,శారదా,బిందు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సురేష్ ఆర్థిక సాయం



**కూసుమంచి మే 21 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన నలగాటి అక్కమ్మ భర్త ఆగయ్య కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ 50కేజీల బియ్యంతో పాటు కొంత ఆర్థిక సహాయం అందించారు. వికలాంగుడు ఆగయ్య అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న భూక్యా సురేష్ స్థానిక మండల నాయకులతో కలిసి బియ్యంతో పాటు అర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ ఆపద అనే పదం చెవిలో పడేలోపే, నేను ఉన్నాను అని తనవంతు సహాయం చేయడానికి ముందు ఉండే మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్ అని కొనియాడారు. తన సొంత మండలంలోనే కాదు, పాలేరు నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ఆపదలో ఉన్నారు అని తెలిస్తే, క్షణం ఆలోచన చేయకుండా తనవంతుగా ఏదో రూపంలో సహాయం చేయడానికి వెనుకాడని మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్ అని అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో నలగాటి అక్కమ్మ మరణ వార్త విని, తనవంతుగా 50కేజీల బియ్యం, 3000 ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అందుకు ఆమె కుటుంబ సభ్యుల తరుపునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ రావు, బెల్లంకొండ వెంకన్న, బారి వీరభద్రం, షేక్ నాగుల మీరా, పెండ్ర ఆంజయ్య, వసుకుల రామారావు, దామళ్ల పాపారావు, కాంగ్రెస్ యువజన విభాగం బెల్లంకొండ సాయి కిరణ్, మొహమ్మద్ రఫీ, వడిత్య సైదా నాయక్, కొమ్ము సుధాకర్, నలగాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చండీయాగంలో ప్రత్యేక పూజలు చేసిన ఏలూరి శ్రీనివాసరావు దంపతులు..

- నేడు సింగరాయపాలెంలో హనుమాన్ జయంతి వేడుకలు..



**తల్లాడ(వైరా), మే 21 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండల పరిధిలోని సింగరాయ పాలెం గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొత్తూరులో దక్షిణముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గత మూడు రోజులుగా చండీయాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చండీయాగంలో గ్రామానికి చెందిన పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఏలూరి శ్రీనివాసరావు దంపతు లు పీటలపై కూర్చున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎటువంటి ఆశుభాలు కలగకుండా, విజయాలు సాధించడానికి, పాడి పంటల అభివృద్ధికి కావాల్సిన శక్తిని ప్రసాదించాలని గ్రామంలో చండీయాగం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత మూడు రోజులుగా ప్రత్యేక యాగాలు ఏర్పాటు చేశారు. నేడు హనుమాన్ జయంతి కావటంతో గ్రామంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆ ప్రాంతంలో తగిన ఏర్పాట్లను ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



# కూసుమంచి లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

- అన్నదానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కూసుమంచి మే 21 ప్రజా జ్యోతి:** స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ నివాసం వద్ద రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసిన నాయకులు, ఆ తరువాత రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ రంగాన్ని తొలిసారి పరిచయం చేసి దేశాన్ని 21వ శతాబ్దంలోకి పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. నవోదయ విద్యాలయంను స్థాపించి సామాన్య పేదలకు కార్పోరేట్ రెసిడెన్షియల్ విద్యను అందించిన ఘనత రాజీవ్ గాంధీదేనన్నారు. ఆయన సేవలు దేశానికి మేలు చేశాయని, అనేక సంస్కరణలు చేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశానికే అంకితమైన రాజీవ్ గాంధీ సేవలను అందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కూసుమంచి మాజీ ఎంపీటీసీ. మాదాసు ఉపేందర్, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్, మండల నాయకులు మంకేనా. వాసు, యడవల్లి రామిరెడ్డి, పెండ్ర అంజయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బెల్లంకొండ శరత్, బానోత్ పీర్యానాయక్, గుండా దామోదర్ రెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, రేలా ప్రదీప్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, భూపాల్ రెడ్డి, చెన్ను వెంకటరమణ, షేక్ నాగుల్ మీరా, కందుల వెంకన్న, సంగయ్య, బీష్మాచారి, లింగారెడ్డి, పవన్ రెడ్డి, సైదా, రేష్, రామారావు, సురేందర్ రెడ్డి, సెట్రామ్ నాయక్, బొంగనాయక్, రవి నాయక్, మాధవరెడ్డి, కాంతా రావు, రాంబాబు, నాగయ్య, పాపా రావు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, మే 21 ప్రజా జ్యోతి :** భారత మాజీ ప్రధాని రాజీవ్ంధీ సేవలు మరవలేనివి అని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు...మండల కేంద్రంలో రాజీవ్గాంధీ వర్ధంతి ని గాంధీ పథం మండల కన్వీనర్ రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఐటీ రంగం ను ప్రపంచం కు తెలియచేసిన ఘనత ఆయన కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు. రాయపూడి నవీన్, వెంకన్న. జెర్రిపోతుల సత్యనారాయణ, ఉపేందర్రావు, కుక్కల హనుమంతరావు, మైశా శంకర్, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పరిశీలన



**కల్లూరు మే 21(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి అధికారులు పరిశీలించడం జరిగింది.సుమారు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 22 ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కె.వి.ఆర్, జమలయ్య,ఆళ్లకుంట నరసింహారావు,ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు,మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి సీఐని అభినందించిన డీజీపీ

- డెత్ కేస్ చేదించిన విషయంలో ప్రశంసించిన డీజీపీ




**కూసుమంచి మే 21 ప్రజా జ్యోతి:** కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ను తెలంగాణ డీజీపీ జీ. జితేందర్ అభినందించారు. ఈ మేరకు బుధవారం డీజీపీ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో వృద్ధ దంపతులను కొందరు హత్య చేశారు. ఈ కేసు విషయంలో అత్యంత వేగంగా నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసే విషయంలో, కేసును చేదించడంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు కీలకపాత్ర పోషించారు. ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ సునిల్ దత్ రాష్ట్ర డీజీపీ జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఐ, కానిస్టేబుల్ ను హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంకు పిలిపించిన డీజీపీ జితేందర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ సంజీవ్ కు, కానిస్టేబుల్ నాగరాజును అభినందించారు. ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. వారి సేవలను కొనియాడారు. కష్టపడిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి గుర్తింపు ఉంటుందని, పోలీస్ శాఖ నుంచి ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ను, కానిస్టేబుల్ నాగరాజు లకు పాలేరు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

# పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..





**తల్లాడ, మే 21(ప్రజా జ్యోతి న్యూస్):** రైతులు పచ్చిరొట్ట విత్తనాలను ఉపయోగించుకొని అదిగది గబడులు సాధించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మండలంలోని గంగిదేపాడు సొసైటీ లో పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేసి వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు మేరకు మేలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. మండలంలో రైతులందరికీ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, తాసిల్దార్ సురేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్ రావు, గణేశుల రవి, అడపా అనిల్ , దగ్గుల రఘుపతి రెడ్డి రైతుల పాల్గొన్నారు.

## యూనిక్ ఐడిని రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

- **ఆపతి వెంకట రామారావు..**

**తల్లాడ, మే 21 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రతిఒక్క రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వాలనే ఆలోచనతో ఈనెల 5వ తారీఖు నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతి కమతానికి ఒక యూనిక్ ఐడి నెంబర్తో దేశవ్యాప్తంగా గుర్తింపు కార్డును అంద జేయుచున్నది. ఇదే ప్రక్రియ ఆన్నారుగూడెం గ్రామములో గత వారం రోజుల నుండి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి హసీనా బేగం రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయుచున్నారు. భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించినారు. రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని రైతు వేదికల వద్దకు



వచ్చి రైతులు కు కేంద్రం ప్రవేశపెట్టిన బహుళ ఉపయోగకరమైన కార్డులను పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, దుగ్గిన్నె వెంకటయ్య, దొబ్బల రమేష్, చిలుకూరి రాములు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.



**నేలకొండపల్లి, మే 21 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు బుధవారం వెళ్లి చినారులను ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. సర్టిఫికెట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..మహిళలు, ఆడ పిల్లల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహాన కల్పిస్తే... అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఆడ పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపె డుతున్నట్లు పేర్కొన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం యెక్క ఉద్దేశ్యం ను వివరించారు. ఈ కార్యక్రమంలంలో ఐసీడీఎస్ ఏసీడీపీ రత్నకుమారి, సూపర్వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆయా లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# డీలర్లు విత్తనాల కొరత చూపిస్తే చర్యలు తప్పవు.






- **పాలేరు నియోజకవర్గ స్థాయి డీలర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**కూసుమంచి మే 21 ప్రజాజ్యోతి :** రైతులకు సరిపడా విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని, ఎవరైనా డీలర్లు, దుకాణదారులు విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తే అట్టి వ్యాపారిపై, డీలర్లపై చర్యలు తీసు కుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య హెచ్చరించారు. బుధవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాల విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విధిగా లైసెన్స్ డిస్ప్లే చేయాలని, స్టాక్ బోర్డు, ప్రైస్ లిస్టును పొందుపరచాలని, లైసెన్సులు ఎప్పటికప్పుడు ఓ ఫామ్ లో బీసీలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎటువంటి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించరాదని, ఆ విధంగా గమనిస్తే వాటి డీలర్ల పై విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని సూచించారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ ఏ డి ఏ వాసవిరాణి మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా అడిగిన రిపోర్టులను అందించాలని తెలియజేశారు. విత్తన చట్టం మరియు ఇతను నియమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంట్ డీలర్లకు వివరించారు. కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని తెలియజేశారు. అనంతరం తిరుమలయపాలెం ఎస్సై జగదీష్, కూసుమంచి ప్రొఫెషన్ ఎస్ఐ దివ్యశ్రీ మాట్లాడుతూ డిలర్లందరూ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, నకిలీ విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియ జేయాలని సూచించారు. అనంతరం ఎన్ఎఫ్ఎల్ కంపెనీ వారి సౌజన్యంతో ఎరువుల డీలర్లకు నూతన ఈ పిఓఎస్ మిషన్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని టెక్నికల్ ఏవో పవన్ మాట్లాడుతూ డీలర్లు అందరూ రానున్న సీజన్లో ఇబ్బంది లేకుండా యూరియా, డిఏపీ నిల్వలను ఉంచుకోవాలని, ఎరువుల విక్రయాలను ఈపిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు సీతారాం రెడ్డి, వాణి, రాధా, ఉమా నగేష్, డీలర్లు పాల్గొన్నారు.